తెలుగు దినపత్రిక

# సూర్యోదయ వార్త

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 53 | గురువారం19.11. 2026 | పేజీలు :8 | వెల: 2




## రామప్ప ముంపు పొలాలకు పరిహారం ఇవ్వాలి..

**ఇంచర్ల రైతులు తహసిల్దార్‌కు వినతి పత్రం..**

**- ములుగు. వెంకటాపూర్. నవంబర్ 18.**

**- ( సూర్యోదయవార్త.. ములుగు ప్రతినిధి)**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని పాలంపేట లో రామప్ప చెరువులో ముంపునకు గురవుతున్న పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ ఇంచర్ల రైతులు తహసిల్దార్ విజయ భాస్కర్ కు వినతి పత్రం సమర్పించారు. రామప్ప–లక్నవరం అనుసంధానంలో నిర్మించే కాలువ భూసేకరణ పై గ్రామ సభ జరిగింది. రామప్ప చెరువులో 32 ఫీట్ల నీటిని నిల్వ ఉండడంతో భూములు మునుగుతున్నాయని . వాటిపై ఆధారపడ్డ మేము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోయారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తహసిల్దార్ విజయ భాస్కర్ తెలిపారు.

# తెలంగాణను విస్తరణ కేంద్రంగా మలచుకోండి

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

‘మీ ప్రధాన కార్యాలయం ముంబయిలోనే ఉంచుకోండి.. తయారీ, వ్యాపార విస్తరణ, అభివృద్ధి కార్యకలాపాలను తెలంగాణలో చేపట్టండి’ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముంబయి పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. ముంబయిలోని వర్లీలో ఫోర్ సీజన్స్ హోటల్‌లో బుధవారం భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) సహకారంతో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026 రోడ్‌షోలో మంత్రి ప్రసంగించారు. తయారీ, సాంకేతికత, ఆవిష్కరణలు, వ్యాపార విస్తరణకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోవాలని కోరారు. ముంబయి నుంచి పెట్టుబడులను తరలించుకురావాలన్నది తమ ఉద్దేశం కాదని, అక్కడి సంస్థలు తమ ప్రధాన కార్యాలయాలను కొనసాగిస్తూనే తెలంగాణలో ఉత్పత్తి, వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకునేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణకు చెందిన కార్మికులు, చేతివృత్తు లవారు, వ్యాపారవేత్తలు ముంబయి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. రెండు ప్రాంతాల మధ్య దశాబ్దాలుగా వాణిజ్య, వ్యాపార సంబంధాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. శతాబ్దం క్రితం తెలంగాణ ప్రజలు ముంబయి భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములయ్యేందుకు ఇక్కడికి వచ్చారని.. ఇప్పుడు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. సాంకేతిక రంగం, జీసీసీలు, డేటా సెంటర్లు, ఔషధ పరిశ్రమలు, వస్త్రాలు, దుస్తుల




తయారీ, మీడియా, వినోద రంగాల్లో తెలంగాణలో విస్తృత అవకాశాలున్నాయని వివరించారు. డిసెంబరు 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026లో పాల్గొనాలని ఆహ్వానించారు. పెట్టుబడులకు వేగంగా అనుమతులు మంజూరు చేసే టీజీ–ఐపాస్ విధానాన్ని వివరించారు. సీఐఐ మహారాష్ట్ర రాష్ట్ర మండలి ఉపాధ్యక్షురాలు ఆర్తి కూచిభట్ల తెలంగాణ ప్రతినిధి బృందానికి స్వాగతం పలికారు. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) వైస్ చైర్మన్, ఎండీ శశాంక, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈవో బి.అజిత్‌రెడ్డి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి పాల్గొన్నారు. సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు ముంబయికి విడివిడిగా సమావేశమయ్యారు.

## షెడ్యూల్డు కులాలు, తెగల సంక్షేమానికి
# అత్యధిక ప్రాధాన్యత

### విద్యా, ఉపాధి రంగాల్లో సముచిత స్థానం

**రాజకీయాల్లోనూ దళితులకు ఉన్నత పదవులు కల్పించాం**

**స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**సీఎంతో షెడ్యూల్డు కులాలు, తెగల సంక్షేమం పార్లమెంటరీ కమిటీ భేటీ**



**హైదరాబాద్: సూర్యోదయ వార్త .**

షెడ్యూల్డు కులాలు, తెగల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బుధవారం ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో ముఖ్యమంత్రితో షెడ్యూల్డు కులాలు, తెగల సంక్షేమంపై ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ భేటీ అయింది. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తేతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి వివరించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు.

శాసనసభ స్పీకర్‌గా, మంత్రులుగా దళితులకు రాజకీయంగా సముచిత అవకాశం కల్పించామన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు వివిధ కార్పొరేషన్లలో అనేక అవకాశాలు కల్పించిన విషయాలను ప్రస్తావించారు. వందేళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా దళితుడికి అవకాశం కల్పించామని, ఉస్మానియాతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐఐటీలలో ఎస్సీ, ఎస్టీలకు వీసీలుగా అవకాశాలు ఇచ్చామని వివరించారు. అర్హత, అవకాశం ఉన్న ప్రతి చోట ఎస్సీ, ఎస్టీలకు స్థానం కల్పించామని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలోనూ వారినే ప్రాధాన్యతగా తీసుకున్నామని వివరించారు. సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధులకు సంబంధించి 50 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీల కోసం ఖర్చు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని గుర్తుచేశారు. వర్గీకరణ అమలు చేయడం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి గారిని కమిటీ సభ్యులు అభినందించారు.

ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు రవి, తాహీర్ గావ్, హరీశ్ చంద్ర మీనా గారు, అనిల్ ఫిరోజియా, అరుణ్ కుమార్, దగ్గుమల్ల ప్రసాద రావుతో పాటు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పలువురు శాసనసభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి రహదారులే కీలకం



- హైటెక్స్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్
- 3,500 మంది ప్రతినిధులు హాజరు
- రోడ్లు, వంతెనల కోసం బడ్జెట్‌లో రూ.5,677 కోట్లు
- హైటెక్స్ లో నిర్వహించిన సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి

## కాంగ్రెస్ గెలుపునకు సీపీఐ వ్యూహం

- ఎమ్మెల్సీ పోరులో కాంగ్రెస్‌కు ఎర్రజెండా అండ
- ప్రకటించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- సీపీఐ సంపూర్ణ మద్దతుకు కృతజ్ఞతలు తెలిపిన సామా రామ్మోహన్ రెడ్డి




ఇందిరమ్మ ఆశయాలే ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తి — ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నివాళి 2


## చెక్ బౌన్స్ కేసులో బండ్ల గణేశ్‌కు ఏడాది జైలు

- రూ.95 లక్షల జరిమానా విధించిన ఒంగోలు కోర్టు
- అప్పీల్‌కు నెల రోజుల గడువు




12


## మునుగోడు నిధులు ఆపితే కురుక్షేత్రమే..

**సీఎం, డిప్యూటీ సీఎంకు రాజగోపాల్ రెడ్డి సూటి హెచ్చరిక**


కొడంగల్‌కేనా తెలంగాణ.. మునుగోడు సంగతేంటి? 2


ఖబడ్దార్ బిడ్డా.. తొక్కితే తొక్కించుకునేలా కనిపిస్తున్నానా?

సొంత ప్రభుత్వంపైనే సమరశంఖం పూరించిన ఎమ్మెల్యే



## ‘భారత్ సమ్మిట్’ పేరుతో దేశ పరువు తీశారు..

కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి తప్ప చేశామా అని తెలంగాణ ప్రజలు ప్రతిరోజూ బాధపడుతున్నారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ విమర్శించారు. బుధవారం బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఒకవైపు ప్రధాని నరేంద్ర మోదీ గారి పాలనకు ప్రపంచ దేశాలు జేజేలు పలుకుతుంటే, మరోవైపు హైదరాబాద్‌లో ప్రభుత్వ ఖర్చుతో ‘భారత్ సమ్మిట్’ పేరుతో సదస్సు పెట్టి దేశ ప్రతిష్టను దిగజార్చారని మండిపడ్డారు. ఇటలీకి చెందిన జియాకోమో ఫిలిబెక్ మన ప్రజాస్వామ్య వ్యవస్థను, ఎన్నికల కమిషన్‌ను అవమానిస్తూ ‘ఓట్ చోర్, గద్దీ ఛోడ్’ అంటూ మాట్లాడుతుంటే, వేదికపై ఉన్న రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబరపడిపోతూ నవ్వుతూ చప్పట్లు కొట్టడం సిగ్గుచేటన్నారు.

**హైదరాబాద్: సూర్యోదయ వార్త .**

- కమీషన్ల కక్కుర్తితో కేంద్ర నిధులను మురగబెడుతున్నారు
- విదేశీయుడు దేశాన్ని అవమానిస్తుంటే రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చప్పట్లు కొట్టడం సిగ్గుచేటు.
- రోజుకు రూ. 350 కోట్ల అప్పులు చేస్తూ, రోడ్ల మరమ్మతులకు చిల్లిగవ్వ కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం.
- ఎల్-నినో కరువుతో పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, బ్యాంకర్ల వేధింపుల నుండి ప్రభుత్వం రక్షణ కల్పించడం లేదు
- బీజేపీ ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్,పాయల శంకర్

## తెలంగాణ ఇచ్చిన సోనియాపై విషం చిమ్ముతారా?

**నెహ్రూ స్థాయిని ప్రశ్నించే అర్హత ఉందా?**

**కేటీఆర్ వ్యాఖ్యలపై ఉత్తమ్ ఘాటు కౌంటర్**

**హైదరాబాద్: సూర్యోదయ వార్త .**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ సంకల్పం కీలకమని, ఆమె నిర్ణయం లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదే కాదని మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఏర్పాటుపై సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయాన్ని మరిచి ఆమెపై కేటీఆర్ వ్యాఖ్యలు చేయడం కృతఘ్నతకు నిదర్శనమని మండిపడ్డారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాతే కేటీఆర్ కుటుంబానికి రాజకీయ పదవులు వచ్చాయని, రాష్ట్రాన్ని ఇచ్చిన నాయకురాలిపై కనీస కృతజ్ఞత లేకుండా మాట్లాడటం బీఆర్ఎస్ నాయకుల నైజాన్ని బయటపెడుతోందని విమర్శించారు. సోనియా గాంధీ రచించిన పుస్తకంలో తెలంగాణ ప్రస్తావన ఉందా లేదా అన్నది ముఖ్యం కాదని, తెలంగాణ ఏర్పాటు కోసం ఆమె తీసుకున్న నిర్ణయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. తెలంగాణ ఏర్పాటుకు సోనియా గాంధీ చేసిన కృషిని కేసీఆర్ సైతం అసెంబ్లీలో ప్రస్తావించారని గుర్తుచేశారు.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను కూడా ఉత్తమ్ కుమార్ రెడ్డి తప్పుబట్టారు. నెహ్రూ గురించి మాట్లాడే స్థాయి




కేటీఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నెహ్రూపై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. నాగార్జునసాగర్ అద్భుతమైన ప్రాజెక్టు అని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి సుమారు 21 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తోందని తెలిపారు. లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టును నిర్మించిన నాయకుల కృషిని కేటీఆర్ తక్కువ చేసి మాట్లాడుతున్నారని విమర్శించారు. కృష్ణా బేసిన్ రైతుల గురించి మాట్లాడే ముందు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పూర్తిచేసిన సాగునీటి ప్రాజెక్టుల వివరాలను వెల్లడించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.



## ఏసీబీకి చిక్కిన పబ్లిక్ ప్రాసిక్యూటర్

**పెద్దపల్లిలో రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటూ..**

**హైదరాబాద్: సూర్యోదయ వార్త .**

నిందితులకు అనుకూలంగా సాక్షుల విచారణను సులభతరం చేయడానికి లంచం తీసుకున్న పెద్దపల్లి కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్‌ను ఏసీబీ అధికారులు బుధవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పీపీకి సహకరించిన ప్రైవేట్ వ్యక్తి రెడ్డిరాజుల రాజయ్యను సైతం పట్టుకుని కేసు నమోదు చేశారు. క్రైం కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తులు కేసు సులభతరం చేయడానికి, న్యాయస్థానంలో విచారణ పెండింగ్‌లో ఉన్న ధర్మారం పోలీస్ స్టేషన్‌లోని క్రైమ్ నంబర్‌లో కేసును అజ్మోటల్‌లో ముగించడానికి చర్యలు తీసుకోవాలని పీపీని మధ్యవర్తి ద్వారా కలిశారు. అయితే ముందుగా రెండు లక్షల రూపాయలు డిమాండ్ చేసి అనంతరం రూ. 1.50 లక్షలకు ఒప్పందం చేసుకున్నారు. దీంతో ఫిర్యాదుదారులు ఏసీబీని ఆశ్రయించారు. అధికారులు వ్యూహం ప్రకారం బుధవారం వల పన్ని లంచం తీసుకుంటున్న పీపీని, మధ్యవర్తిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కేసు నమోదు చేశారు. ఇద్దరిని కరీంనగర్‌లోని ఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీబీ అధికారులు వివరించారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పరామర్శ...

### రూ.10 వేల ఆర్థిక సహాయం.



**వాజేడు, నవంబర్ 18 (సూర్యోదయ వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీకి చెందిన అల్లి రాంబాబు సోమవారం మరణించారు. విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బుధవారం మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా అల్లి రాంబాబు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి...

- పభుత్వ భూములకు రక్షణ కల్పించాలి.
- ఆదివాసి సంఘాల ఐక్య కార్య చరణ కమిటీ.



**వెంకటాపురం. నూగూరు. ములుగు జిల్లా. నవంబర్ 18 - ( సూర్యోదయ వార్త. ప్రతినిధి)**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాత్రాపురం రైతు వేదిక ప్రాంగణంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కు పలు సమస్యలతో కూడిన మెమొరాడం ఆదివాసీ సంఘాల యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. భారత రాజ్యాంగం ఆదివాసులకు ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 భూ బదలాయింపు నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఈ సందర్భంగా గొండ్వాన సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్, ఆదివాసి నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ మాట్లాడుతూ! 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో 1/70 నిబంధనల ఉద్దేశం ఆదివాసీల భూములు చట్టవిరుద్ధంగా గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడటమే అయితే అనేక ప్రాంతాల్లో భూముల బదలాయింపులు, ఆక్రమణలు, వివాదాలు కొనసాగుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ చేపట్టి, చట్టవిరుద్ధమైన భూ బదలాయింపులు ఉన్నట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనీ కోరారు..

–మా ప్రధాన డిమాండ్లు.

ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 నిబంధనలను కఠినంగా అమలు చేయాలి.. ఆదివాసీల భూములపై వచ్చిన ఫిర్యాదులను ప్రత్యేకంగా విచారించాలి.. చట్టవిరుద్ధమైన భూ బదలాయింపులు ఉన్నట్లు నిర్ధారణ అయితే, చట్టప్రకారం భూములను తిరిగి హక్కుదారులకు అందించే చర్యలు చేపట్టాలి.. పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలి.. భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, పారదర్శకంగా నిర్వహించాలి.. ఆదివాసీల భూములపై ఆక్రమణలు జరుగుతున్నాయనే ఫిర్యాదులపై రెవెన్యూ, × ఐటిడిఏ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలి.. 1/70 నిబంధనల అమలులో నిర్లక్ష్యం లేదా అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.. ఆదివాసీలకు వారి భూములపై హక్కులు, అందుబాటులో ఉన్న చట్టపరమైన పరిష్కారాలపై అవగాహన కల్పించాలి.ప్రభుత్వం ఇకనైనా స్పందించి 1/70 చట్టపరమైన రక్షణలను సమర్థవంతంగా అమలు చేయాలి. ఆదివాసీల భూముల రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పారదర్శకమైన చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనేం ప్రతాప్, ఆదివాసి నవనిర్మాణ సేన వెంకటాపురం మండల అధ్యక్షుడు వాసం నారాయణ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల ఆధ్యక్షుడు తుర్సం కృష్ణ బాబు, కుర్సాం విజయ్, కొప్పుల ఆది, మదనయ్య,లక్ష్మి,నాగరాజు, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## గుమ్మడిదొడ్డిలో 22 మందికి నూతన చేయూత పెన్షన్లు మంజూరు.



**వాజేడు, నవంబర్ 18 (సూర్యోదయ వార్త):**

– తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గం, వాజేడు మండలంలో బుధవారం నూతన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 22 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన చేయూత పెన్షన్లు మంజూరయ్యాయి.మంజూరైన పెన్షన్ ధ్రువీకరణ పత్రాలను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా, గుమ్మడిదొడ్డి గ్రామ సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్ సమక్షంలో అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కి కృతజ్ఞతలు తెలిపారు.. వాజేడు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు. గుమ్మడిదెడ్డి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టల్లో ఆదివాసి భూములకి రీ సర్వే చెయ్యాలి

- సాగు భూములకు పట్టాలు మంజూరు చేయాలి
- భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు కి వినతి పత్రం అందజేసిన ఏఎన్ఎస్ నాయకులు..

**నూగూర్ వెంకటాపురం నవంబర్ 18. ( సూర్యోదయ వార్త. ప్రతినిధి.)**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని కర్రె గుట్టలో ఆదివాసి భూలకు రీసర్వ్ చేసి, ధరణి పోర్టల్ లో లెక్కించాలని, భద్రాచలం శాసనసభ్యులు వెంకటరావుకి, ఏ ఎన్ ఎస్ మండల అధ్యక్షుడు వాసం నా రాయణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ మండల అధ్యక్షుడు వాసం నారాయణ మాట్లాడుతూ... కర్రె గుట్టల ప్రాంతంలో ఉన్న పామూరు, జెల్ల డోలి చలమల తడపల కుకునూరు గ్రామాలలో ఆదివాసీలు వందల ఏళ్ళుగా జీవించి ఉన్నారని అన్నారు. ఈ గిరిజన గ్రామాలు ఏళ్లుగా రోడ్డు హాస్పిటల్ విద్య వైద్యం వంటి మౌలిక సౌకర్యాలు లేక



అక్కడే జీవించి ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అక్కడ సౌకర్యాలు కల్పించలేక కర్రెగుట్ట నుంచి కిందకు దింపి వారికి జీవించడానికి భూమి కేటాయించలేదని అన్నారు. కర్రెగుట్టల నుంచి కిందకు వచ్చిన ఆదివాసులు వ్యవసాయ లేక శాశ్వత కూలీలుగా మారారని అన్నారు. కర్రె గుట్టల ప్రాంతంలో పైన ఉన్న ఆదివాసుల వారసత్వ భూములు ఉన్నాయని తెలిపారు. అలాంటి ప్రభుత్వాలు ఆ గ్రామాలకు వెళ్లి సర్వే చేసి అందరికీ పట్టాలు జారీ చేయకపోవడం ప్రభుత్వ యొక్క పొరపాటున అన్నారు. 2018 –19 కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం భూప్రక్షాళన సమయంలో పైన తెలపైన గ్రామాల్లో ఉన్న భూములను డిజాక్టేడ్ గ్రామాలుగా ప్రకటించారని అన్నారు. రెవిన్యూ అధికారులు ఆ గ్రామాలకు చెందినఆదివాసీ పట్టా దారులకు పేసా చట్టం ప్రకారం పేసా గ్రామ సభలు పెట్టిఆదివాసీల ఆమోదం ద్వారా ముందస్తు నోటీసులు ద్వారా రిజెక్టెడ్ గ్రామాలకు నిర్ధారించాలని అన్నారు. న్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినరీ సర్వే ద్వారాఆ గ్రామాల్లో ఉన్న భూములకు రి సర్వే చేసి భూభారతి పోర్టల్ లో పొందుపరచి పట్టాలు మంజూరు చేసి ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ సేన జిల్లా కన్వీనర్ కుంజ మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు కంతి విజయ్,ఏ ఎన్ ఎస్ నాయకులు బొగ్గుల దేవేందర్, ఏ ఎన్ ఎస్ మండల ఉపాధ్యక్షులు కంతి శంకర్,తదితరులు పాల్గొన్నారు..

# నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఆర్థిక చేయూత!

- పలక లక్ష్మి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత..
- కష్టకాలంలో అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు..

**ఏటూరునాగారం, నవంబర్ 18:.( సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి )**

తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నాయకత్వంలో , ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండ్ల దేవేందర్ అధ్యక్షతన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఏటూరునాగారం మండలంలోని ఆకులవారి గణపురం గ్రామానికి చెందిన పలక లక్ష్మి మృతి చెందగా, బుధవారం ఆమె 11వ రోజు దినకర్మ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ



నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. అనంతరం కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తమ వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, అవసరమైన సమయంలో తమ వంతు సహాయ సహకారాలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం, ఆపదలో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పించడం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏటూరునాగారం టౌన్ అధ్యక్షులు రంజిత్, బ్లాక్ కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి సరికొప్పుల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ వంగపట్ల రవి యాదవ్, మండల అధికార ప్రతినిధి గంపల శివ, ఎస్సీ సెల్ నాయకులు కర్నె సత్యం, పడిదల హనుమంతు, దాసరి కృష్ణ, ఉపాధ్యక్షులు తూర్పాటి కుమారస్వామి, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంగపేట జెడ్పీహెచ్ఎస్ పనితీరుపై ప్యానెల్ బృందం సంతృప్తి..

- పాఠశాల విద్యా ప్రమాణాలు, బోధనాభ్యసన కార్యక్రమాలు
- పాఠశాల నిర్వహణపై క్షేత్రస్థాయి పరిశీలన.

**మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 18 ( సూర్యోదయ వార్త.)**

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ( జడ్పీహెచ్ఎస్ ) ప్యానెల్ బృందం సందర్శించి పాఠశాల పనితీరు, విద్యా కార్యక్రమాల అమలు, పాఠశాల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా ప్యానెల్ బృందం పాఠశాలలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించింది. ముఖ్యంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, తరగతి గది బోధన, ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు, విద్యార్థుల హాజరు, విద్యా ఫలితాల మెరుగుదలకు చేపడుతున్న చర్యలు, పాఠశాల రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించింది.అదేవిధంగా పాఠశాలలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, తరగతి గదుల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించింది. విద్యార్థుల్లో క్రమశిక్షణ,



నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరాలు తెలుసుకుంది.విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జీవన నైపుణ్యాలు, ఆరోగ్య అవగాహన, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని ప్యానెల్ బృందం పేర్కొంది. పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న సమష్టి కృషి, పాఠశాల నిర్వహణలో చూపుతున్న బాధ్యత, అంకితభావం పట్ల సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోడెం మేనక , ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు క్రాంతి. పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యసన ప్రగతి, పాఠశాల అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలను ప్యానెల్ బృందానికి వివరించారు.ప్యానెల్ బృందం సభ్యులు పాఠశాల ప్రస్తుత పనితీరును ప్రశంసిస్తూ, ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన విద్యా ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో ప్యానెల్ బృందం తరఫున గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సోమారెడ్డి., సభ్యులు బాబురావు, దేహమూద్, జవహర్, నాగేశ్వర్ రావు, విద్యాసాగర్, హాజినూరాన్, మల్లయ్య .అలాగే పాఠశాల ఉపాధ్యాయులు నాగేందర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, అనంతరావు, సతీష్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి,నాగేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.ప్యానెల్ బృందం సందర్శన, వారి సానుకూల స్పందన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. భవిష్యత్తులో కూడా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.ఈ సందర్భంగా విలువైన సూచనలు సలహాలు అందించిన ప్యానెల్ టీమ్ బృందానికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# రమణక్కపేటలో సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం..

- నిరుపేద కుటుంబానికి తీరని నష్టం.
- పూర్తిగా ఇల్లు కాలిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మహిళ.
- భారీగా ఆస్తి నష్టం ప్రభుత్వమే తమను ఆదుకోవాలి.
- ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి మాకు అండగా నిలవాలి...
- బాధిత కుటుంబానికి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆదుకోవాలని గ్రామస్తుల మనవి.

**మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 18 ( సూర్యోదయ వార్త. ప్రతినిధి )**

ములుగు జిల్లా మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలో బుధవారం ఉదయం గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైంది . స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం రమణక్కపేట గ్రామానికి చెందిన ఇందారపు చంచులక్ష్మి ఇంట్లో ప్రమాద శాత్తు మంటలు సెలరేగి సిలిండర్ కు అంటుకున్నాయి. ఒక్కసారిగా భారీ శబ్దంతో సిలిండర్ పేలడంతో మంటలు ఇల్లంతా వ్యాపించాయి. ఇంట్లో విలువైన వస్తువులు.. డాక్యు



మెంట్స్. మూడు తులాల బంగారం. అలాగే ఇంటి నిర్మాణం కోసం ఆ నిరుపేద కుటుంబం దాచుకున్న 5 లక్షల రూపాయలు పూర్తిగా మంటల్లో కాలిపోయాయి. ఈ ఘోరమైన పరిస్థితిలో ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో కన్నీరు మున్నీరయ్యారు. తినడానికి కనీసం నిత్యవసర సరుకులు కూడా ఏమీ లేకుండా పూర్తిగా మంటల్లో కాలిపోయాయి.. మంటలు చెలరేగిన వెంటనే గమనించిన గ్రామస్తులు నీటితో మంటలను అదుపు చేసిన ఫలితం మాత్రం నిరాశనం మిగిల్చింది. పూర్తిగా మంటల్లో కాలిపోయిన ఇంటిని చూస్తూ బాధితురాలు ఇందారపు చంచులక్ష్మి కన్నీరు పెట్టుకున్నారు. బాధితురాలి అండగా రవణక్కపేట గ్రామస్తులు తమకు తోచినంత ఆర్థిక సహాయాన్ని అందించి మనో ధైర్యాన్ని నింపారు. ప్రభుత్వం ఇల్లు కోల్పోయిన బాధితురాలికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని . ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకోవడంలో తమ వంతుగా సహాయంగా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు. రాజకీయ పార్టీ నాయకులు. ప్రజా సంఘాల నాయకులు. ఆ కుటుంబానికి అండగా నిలవాలని గ్రామస్తులు కోరారు.



## నూతన చేయూత పెన్షన్‌లు మంజూరు చేసిన మంత్రి సీతక్క కి ధన్యవాదములు

- సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్వ రవీందర్..
- ఊరట్టం జీపీ పరిధిలో 12 మంది కి నూతన పెన్షన్ లు..

తాడ్వాయి ములుగు జిల్లా. నవంబర్ 18( సూర్యోదయ వార్త . ములుగు ప్రతినిధి ).



ములుగు జిల్లా తాడ్వాయి మండలం కు 306 నూతన చేయూత పెన్షన్ లు మంజూరు చేసి మంగళవారం మండల కేంద్రం లో పంపిణి చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్. శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి. ధనసరి అనసూయ సీతక్క కు ప్రత్యేక ధన్యవాదములు అని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్వ రవీందర్ అన్నారు. ఇందులో ఊరట్టం గ్రామపంచాయతీ పరిధిలో 12 మంది కి ఇవ్వడం జరిగింది అని అన్నారు.

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా వరుకోలు కళాచందర్

**33 ఏళ్ల జర్నలిజం ప్రస్థానానికి గుర్తింపు...**

**ఆ మాచార హక్కు చట్టం అమలులో విశేష కృషి**



హుస్నాబాద్ (సూర్యోదయ వార్త)

మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజం రంగంలో కొనసాగుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న సీనియర్ జర్నలిస్ట్ వరుకోలు కళాచందర్‌కు మరో గుర్తింపు లభించింది. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఆయన ఎన్నికయ్యారు. 33 ఏళ్లుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న కళాచందర్ వార్తా కథనాలతో పాటు సమాచార హక్కు చట్టం అమలుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేశారు. ముఖ్యంగా ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 4(1)(బి) అమలుతో ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత పెంపొందించేందుకు ఉద్యమించారు. సమాచార హక్కు చట్టంపై ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి సమావేశాల్లో పాల్గొని గ్రామీణ ప్రజలకు చట్టం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కృషికి అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ నుంచి ప్రశంసలు అందుకున్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన కళాచందర్‌కు టీయూడబ్ల్యూజే నాయకులు, జర్నలిస్టు ప్రతినిధులు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని కళాచందర్ తెలిపారు.

## - విద్యార్థినీ....విద్యార్థుల్లో ఓటు హక్కు పై అవగాహన పెంపొందించాలి..

**- ములుగు -ఆర్డీవో. కృష్ణవేణి..**



ములుగు. నవంబర్ 18- ( సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి )



– విద్యార్థిని విద్యార్థుల్లో ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించాలని ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి సూచించారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ( ఈ ఎల్ సి ఎస్ ) ఆధ్వర్యంలో బుధవారం ములుగు ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఆర్డీవో కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన ఈ పోటీల్లో ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 10 మండలాల పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి విద్యార్థి ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాధ్యతాయుత పౌరులుగా ఎదగడంతో పాటు ఎన్నికల ప్రక్రియలో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.స్వచ్ఛమైన ఓటరు జాబితా ప్రాముఖ్యత, ఓటు హక్కు ప్రాధాన్యత అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ఓటరు జాబితా తయారీ, సవరణలు, ఈవీఎంలు, వీవీప్యాట్, పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై క్విజ్ పోటీల ద్వారా విద్యార్థుల అవగాహనను పరీక్షించారు.పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అధికారులు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ భవిష్యత్తులోనూ ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా ఎన్నికల అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆర్డీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ విజయభాస్కర్, మండల విద్యాధికారి వజ్జ తిరుపతి, డిప్యూటీ తహసీల్దార్ నితీష్, ఎన్నికల అధికారులు, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల

## సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వం లక్ష్యం

**- భద్రాచలం ఎమ్మెల్యే. తెల్లం వెంకట్రావు..**

నూగూర్ వెంకటాపురం నవంబర్ 18 ( సూర్యోదయ వార్త. ప్రతినిధి)





గిరిజన గ్రామాలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు పత్రిక ముఖంగా తెలిపారు. ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం గొప్ప విషయం అని ఆయన పేర్కొన్నారు. వెంకటాపురం వంటి మారుమూల గిరిజన ప్రాంతాలకు సైతం సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాత్ర పురం రైతు వేదిక నందు అధికారుల సమక్షంలో పెన్షన్ పట్టాలు మంజూరు చేశారు. ప్రజలు అంత హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్పిఎస్ చైర్మన్ మోహన్ రావు, వెంకటాపురం కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, మండల అభివృద్ధి అధికారి బి ప్రవీణ్ కుమార్, తాసిల్దారు వేణుగోపాల్, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## డిఎ- జూగా పథకం పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో
- గోవిందరావుపేట మండలంలో అభివృద్ధి పనులు, ఆశ్రమ పాఠశాల, బాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పీఓ.

ఏటూరునాగారం, నవంబర్ 18: ( సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి )

– గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాల కల్పనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ధర్తి ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ ( డి ఎ – జుగ ) పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. పథకం అమలు పురోగతిని స్వయంగా పరిశీలించేందుకు బుధవారం గోవిందరావుపేట మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి నిర్మాణ పనులు, విద్యాసంస్థల నిర్వహణను క్షేత్రస్థాయిలో సమీక్షించారు.

**డి ఏ -జుగ పథకం కింద సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణ పనుల పరిశీలన:.**

– గోవిందరావుపేట మండలం కార్లాపల్లి గ్రామంలో డి ఏ –జుగ పథకం కింద చేపడుతున్న సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణ పనులను పీఓ పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్లాస్టరింగ్ పనుల పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..

**ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సదుపాయాలు, విద్యా ప్రమాణాల పరిశీలన:..**



అనంతరం ఏ హెచ్ ఎస్ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించిన పీఓ వంటగది, స్టోర్ గదులను పరిశీలించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న గ్యాస్ సిలిండర్లు, వంట సామగ్రి నిల్వలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన పరిమాణాల్లో పెద్ద, చిన్న వంట పాత్రలు అందుబాటులో ఉండేలా చూడాలని, విద్యార్థులకు నిర్దేశిత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.అలాగే పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి చదువు, పరీక్షల సన్నద్ధత, అభ్యసన స్థాయిని తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న 21 రకాల సదుపాయాల అమలు, ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు, వివరాల నవీకరణను పరిశీలించారు. విద్యార్థుల్లో చదవడం, రాయడం వంటి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తరగతి గదుల్లో మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు. పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి, సమస్యలను పరిష్కరించాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు.



**డి ఎ జుగ కింద బాలికల హాస్టల్‌లో 20 యూనిట్ల నిర్మాణ పనుల పరిశీలన:..**

– తదుపరి చల్వాయి పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను సందర్శించిన పీఓ, డి ఏ –జుగ పథకం కింద బాలికల కోసం చేపడుతున్న టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ నిర్మాణంలో 10 టాయిలెట్లు, 10 బాత్‌రూమ్‌లు కలిపి మొత్తం 20 యూనిట్లు ఏర్పాటు చేస్తున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బాలికలకు అవసరమైన పారిశుధ్య సదుపాయాలు మెరుగుపడేలా నిర్మాణ పనులను నాణ్యతతో, ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల నాణ్యత, పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతి, పారిశుధ్య సౌకర్యాల కల్పనకు డి ఏ –జుగ పథకం ద్వారా చేపడుతున్న పనులు ఎంతో కీలకమని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి పనిని బాధ్యతతో, నాణ్యతతో పూర్తి చేయాలని, విద్యార్థుల సంక్షేమం మరియు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు...

## శివాపురం, గోగుపల్లిలో కాంగ్రెస్ గ్రామ కమిటీలు ఏకగ్రీవ ఎన్నిక..

- పార్టీ బలోపేతానికి ఐక్యంగా ముందుకు సాగాలి.
- మండల పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్..

ఏటూరునాగారం, నవంబర్ 18:- ( సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నాయకత్వంలో , ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్. ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శివాపురం, గోగుపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కమిటీలు కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామ అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



**శివాపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ:.**

– అధ్యక్షులు: రేగ సాగర్– ఉపాధ్యక్షులు: జిల్లాల జంగారెడ్డి– వర్కింగ్ ప్రెసిడెంట్: పెంచికల రాంబాబు– ప్రధాన కార్యదర్శి: కన్నెబోయిన సాంబరాజు– సహాయ కార్యదర్శి: కప్పల వెంకన్న– ప్రచార కార్యదర్శి: బైరబోయిన నాగరాజు– సోషల్ మీడియా: కల్తీ యాదగిరి– గౌరవ అధ్యక్షులు: కాసర్ల భాస్కర్ రెడ్డి, ఒర్రె రవి, గద్ద రాజు, రేగ నర్సక్క..

**గోగుపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ:.**

– అధ్యక్షులు: సుంకరి సుధాకర్ రెడ్డి–ఉపాధ్యక్షులు: మొర్రం కుమార్– వర్కింగ్ ప్రెసిడెంట్: పెంచికల రాంబాబు– ప్రధాన కార్యదర్శి: కప్పల అశోక్– సహాయ కార్యదర్శులు: కామాండ్ల కుమార్, బిమ్లా బద్రి– సోషల్ మీడియా: కల్తీ యాదగిరి– ప్రచార కార్యదర్శి: మొట్టి ప్రవీణ్– గౌరవ అధ్యక్షులు: పూనెం రాజు, పూనెం స్వామి, పాటి యాదయ్య, దొడ్డి సత్యం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి సరికొప్పుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు వావిలాల చిన్న ఎల్లయ్య, యూత్ అధ్యక్షులు గంట కృష్ణారెడ్డి (ఠాగూర్), వర్కింగ్ ప్రెసిడెంట్లు చేలా వినయ్ కుమార్, దొంగిరి మధుబాబు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండగొర్ల పోశయ్య, టౌన్ అధ్యక్షులు కే. రంజిత్ కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ వంగపట్ల రవి, మండల ఉపాధ్యక్షులు తూర్పాటి కుమారస్వామి, పోలెబోయిన గోపాల్, శివాపురం సర్పంచ్ జబ్బ సరోజన, జాడి సత్యనారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని నూతన కమిటీలకు అభినందనలు తెలిపారు...



## మార్క్సిస్టు నేత భూక్యా బాబన్నకు సిద్దెల రవి ఘన నివాళి

**కొత్తగూడెం (సూర్యోదయ వార్త)**


కొత్తగూడెం ప్రాంత తొలి తరం కమ్యూనిస్టు నాయకుడు, మార్క్సిస్టు ఉద్యమ ఆదర్శ నేత భూక్యా బాబన్నకు ప్రముఖ విద్యావేత్త, అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు సిద్దెల రవి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి కార్మిక ప్రాంతంలో సీపీఎం నిర్మాణానికి భూక్యా బాబన్న విశేష కృషి చేశారని కొనియాడారు. గోచీ, గొంగడితో పల్లెపల్లెకు వెళ్లి తన పాటలు, మాటల ద్వారా వేలాది ప్రదర్శనలు నిర్వహిస్తూ ఎర్రజెండా భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని పేర్కొన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేయడమే కాకుండా, తన కుటుంబాన్ని సైతం కమ్యూనిస్టు ఉద్యమంలో భాగస్వాములను చేసిన ఆదర్శ నాయకుడని స్మరించుకుంటూ విప్లవ జోహార్లు అర్పించారు.



తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...



## ఆకట్టుకుంటున్న 'హరిహర పుత్ర'.. టీజర్!



టాలెంటెడ్ హీరో వైభవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'హరిహర పుత్ర'. బ్లాక్‌బస్టర్ సినిమా 'మాళిగాపురం' ఫేమ్ విష్ణు శశి శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. స్వామి అయ్యప్ప భక్తి, ఆధ్యాత్మికత మరియు ఉత్కంఠభరితమైన రహస్యాల నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా తెలుగు టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ చిత్రంలో వైభవ్ పూర్తి భక్తిభావంతో కూడిన అయ్యప్ప భక్తుడిగా నటిస్తుండగా, ఆయన సరసన మీనాక్షి గోవిందరాజన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. వీరితో పాటు ఆడుకాలం నరేన్, అరవింద్ ఆకాష్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రంలో రవి మోహన్, మిర్చి శివ, వెంకట్ ప్రభు, కృష్ణ, మహత్, ప్రేమ్‌జీ అమరన్ మరియు గంగై అమరన్ వంటి ప్రముఖులు ప్రత్యేక పాత్రల్లో నటిస్తున్నారు. తంత్రా ఫిలింస్ పతాకంపై జె.కె. శరవణ, ఎం. రాజారామ్ ఈ చిత్రాన్ని నిర్మించగా, ప్రముఖ దర్శకుడు వెంకట్ ప్రభు దీనికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాకు ప్రేమ్‌జీ అమరన్ సంగీతం అందిస్తుండగా, ప్రవీణ్ కె.ఎల్. ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## 'మసూద' సినిమాకు 4 ఏళ్లు!



టాలీవుడ్ వర్ధమాన నటుడు తిరువీర్ కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సంచలనాత్మక హారర్ థ్రిల్లర్ 'మసూద'. సాయికిరణ్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా, స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రం, ఎలాంటి భారీ అంచనాలు లేకుండా చిన్న సినిమాగా 2022 నవంబర్ 18న విడుదలై బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించింది. అప్పట్లో ప్రేక్షకులను భయపెడుతూనే బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించిన ఈ సినిమా, తాజాగా విడుదలై నాలుగేళ్లు పూర్తి చేసుకుంది. ఈ చిత్రంలో కేవలం భయపెట్టే హారర్ సన్నివేశాలు మాత్రమే కాకుండా, ప్రేక్షకులను కట్టిపడేసే బలమైన భావోద్వేగాలు ఉండటంతో అన్ని వర్గాల ప్రేక్షకులు దీనికి కనెక్ట్ అయ్యారు. ఒక సాధారణ అమ్మాయి మసూద ఆత్మ ఆవహించడం, ఆమెను కాపాడుకునేందుకు తల్లి నీలం (సంగీత), పక్కనే ఉండే గోపి (తిరువీర్) చేసే ప్రయత్నాలు సినిమాను ఆద్యంతం ఉత్కంఠగా నడిపించాయి. తిరువీర్ సహజ నటనతో పాటు, కీలక పాత్రలో నటించిన నటి సంగీత అద్భుతమైన పెర్ఫార్మెన్స్ సినిమా విజయానికి ప్రధాన బలంగా నిలిచాయి. అలాగే కావ్యా కల్యాణ్‌రామ్, శుభలేఖ సుధాకర్ తదితరుల నటన కూడా చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కినప్పటికీ, పకడ్బందీ స్క్రీన్ ప్లే మరియు నేపథ్య సంగీతంతో ప్రేక్షకులకు సరికొత్త హారర్ అనుభూతిని పంచింది 'మసూద'. ఈ సినిమా ఘన విజయం తిరువీర్ కెరీర్‌ను మలుపు తిప్పడమే కాకుండా, టాలీవుడ్‌లో కొత్త తరహా హారర్-థ్రిల్లర్ జోనర్‌కు సరికొత్త ఊపునిచ్చింది. విడుదలై ఇన్ని ఏళ్లు గడుస్తున్నప్పటికీ, ఈ సినిమా అందించిన భయంతో కూడిన థ్రిల్ మాత్రం ప్రేక్షకుల మదిలో అలాగే నిలిచిపోయింది. మరోవైపు ఈ సినిమా సీక్వెల్ ఎప్పుడా అని ప్రేక్షకుల ఎదురుచూస్తున్నారు.

## 'ఈత' సినిమా నాకు ఎంతో నేర్పింది..



అదే అసలైన సవాలుగా అనిపించింది: శ్రద్ధా కపూర్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఈత'. మరాఠీ దిగ్గజ కళాకారిణి విఠాబాయి నారాయణగావ్కర్ జీవిత కథ ఆధారంగా దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ బయోపిక్‌ను తెరకెక్కిస్తున్నారు. డిసెంబర్ 4న ఈ సినిమా విడుదల కాబోతుండగా.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రద్ధా కపూర్ విఠాబాయి పాత్ర కోసం తాను పడిన కష్టాలతో పాటు.. పలు ఆసక్తికర విశేషాలను పంచుకున్నారు. ఈ సినిమాకు సంతకం చేసే సమయానికి తనకు లావణి డ్యాన్స్ గురించి ఏమీ తెలియదని శ్రద్ధా ఓపెన్‌గా చెప్పారు. దానికోసం ఎన్నో వర్క్‌షాప్స్‌లో పాల్గొని, శకుంతల జీ వంటి సీనియర్ కళాకారులను కలిసి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. కాలికి గజ్జెలు కట్టుకుని ప్రాక్టీస్ చేస్తే స్టెప్పులు ఎవరైనా వేయగలరని, కానీ తమాషా కళాకారుల జీవితాల్లోని కష్టాలను, బాధను, సంతోషాన్ని హావభావాల ద్వారా చూపించడమే అసలైన సవాలు అనిపించిందని శ్రద్ధా అన్నారు. ఇక ఈ సినిమా షూటింగ్ సమయంలో తన కాలికి ఒక్కో వైపు నాలుగు కిలోల చొప్పున, మొత్తం ఎనిమిది కిలోల బరువైన గజ్జెలు కట్టుకుని డ్యాన్స్ చేశానని శ్రద్ధా వెల్లడించారు. ఓ పాట చేస్తున్న సమయంలో గాయపడి.. కొద్ది కాలంపాటు షూటింగ్‌కు గ్యాప్ ఇచ్చినట్లు తెలిపారు. అయితే దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ప్రతి పాటకు ముందు రెండు మూడు వారాల పాటు కఠినమైన రిహార్సల్స్ చేయించడం వల్లే తాను ఆ పాత్రకు న్యాయం చేయగలిగానని ఆమె చెప్పారు. ఇక సినిమాల ఎంపిక గురించి మాట్లాడుతూ..తనకు కథ మాత్రమే ముఖ్యమని శ్రద్ధా అన్నారు. తాను 80 లేదా 90 ఏళ్ల వయసుకు వచ్చాక, ఫలానా మంచి సినిమా చేయలేకపోయానే బాధ తనకు ఉండకూడదని, అందుకే 'ఈత' లాంటి గొప్ప కథల కోసమే ఎదురుచూస్తుంటానని తెలిపారు.

## విమర్శలను మోటివేషన్‌గా మార్చుకుంటున్నా: దుల్కర్ సల్మాన్!



ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ ఆన్‌లైన్ నెగెటివిటీ, విమర్శలను ఎదుర్కొనే విధానంపై మరియు అవి తన కెరీర్ ఎంపికలపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయనే దానిపై తాజాగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. గతంలో తనను తీవ్రంగా కుంగదీసిన విమర్శలు ఇప్పుడు తనకు సులభంగా ఎదుర్కొనేలా మారాయని తెలిపారు. తన ఉద్దేశం ఎప్పుడూ మంచి సినిమాలు చేయడమేనని, ఎంత కష్టపడినా కొద్దిపాటి నెగెటివిటీ రావడం సహజమని ఆయన గ్రహించారు. అయితే, ఆ నెగెటివిటీని తానెప్పుడూ కక్షగా లేదా అసూయగా మార్చుకోలేదని, దాన్ని ఒక మోటివేషన్‌గా తీసుకుని తనని తాను నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తానని దుల్కర్ వెల్లడించారు. "కొంతమంది నేను ఒక పాత్ర చేయలేనని భావిస్తే, నేను దాన్ని సవాల్‌గా తీసుకుని చేయడానికి ప్రయత్నిస్తాను. భయపెట్టే లేదా సవాల్‌తో కూడిన పాత్రలను ఎంచుకోవడం వల్ల నటుడిగా నా ఎదుగుదల సాధ్యమైంది. ప్రస్తుతం నాలో ఎలాంటి కసి లేదా పగ లేదు" అని ఆయన భావోద్వేగంగా చెప్పుకొచ్చారు.

మరోవైపు, పవన్ సాధినేని దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న తెలుగు డ్రామా చిత్రం 'ఆకాశంలో ఒక తార' నవంబర్ 20, 2026న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదే రోజున ఆయన తండ్రి, మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి నటించిన 'ఓ.ఎం: ఆపరేషన్ మోల్' కూడా విడుదలవుతుండటంతో, బాక్సాఫీస్ వద్ద తండ్రీకొడుకుల సినిమాల మధ్య ఆసక్తికరమైన పోటీ నెలకొంది.

### ఎవరినీ అడగలేదు.. కానీ ఆ డైరెక్టర్‌ను మాత్రం

## నాతో సినిమా చేయమని అడిగా: చిరంజీవి!




అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ఏ వేదికపై మాట్లాడినా అక్కడ నవ్వులు పూయడం, ఆ విశేషాలు సోషల్ మీడియాలో ట్రెండ్ కావడం కామన్. తాజాగా 'ఇట్లు అర్జున' సినిమా సక్సెస్ మీట్ వేదికగా ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ కార్యక్రమంలో దర్శకుడు వెంకీ కుడుములని ఉద్దేశించి చిరంజీవి సరదాగా, చమత్కారంగా చేసిన కామెంట్స్ అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

చిరంజీవి తనదైన శైలిలో మాట్లాడుతూ.. "నేను ఎవరినీ నాతో సినిమా చేస్తావా అని అడగలేదు.. కానీ ఈ దుర్మార్గుడిని (వెంకీ కుడుముల) మాత్రం అడిగా! మంచి కథతో వస్తాడని చకోర పక్షిలా ఎదురుచూశా" అంటూ కుడుములతో సినిమా చేయడానికి తాను ఎంతగా ఆసక్తిగా ఉన్నానో తెలియజేశారు. ఒక అగ్ర హీరో స్వయంగా డైరెక్టర్‌ను అడిగానని చెప్పడం, పైగా ఆయనపై చూపించిన ఆప్యాయతతో కూడిన సరదా వ్యాఖ్యలు అక్కడ ఉన్నవారందరినీ నవ్వించాయి.

చిరంజీవి నోటి నుంచి వచ్చిన ఈ మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మెగాస్టార్ స్వయంగా తనతో సినిమా చేయమని కోరడంతో, త్వరలోనే వీరిద్దరి కాంబినేషన్‌లో ఒక క్రేజీ ప్రాజెక్ట్ పట్టాలెక్కబోతుందనే చర్చ ఫిలింనగర్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. చిరు చేసిన ఈ సరదా కామెంట్స్ ప్రస్తుతం మెగా అభిమానులకు కూడా ఫుల్ జోష్ ఇస్తున్నాయి.

## తమిళంలోకి ఆనంద్ దేవరకొండ సినిమా



టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తమ్ముడు, యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన తెలుగులో నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'గం గం గణేశా' ఇప్పుడు తమిళ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాను తమిళంలో 'జై జై గణేశా' పేరుతో అనువదించి విడుదల చేస్తున్నారు.

జేజే మూవీస్ పతాకంపై నిర్మాత విజయ్ మాధవన్ ఈ చిత్రాన్ని తమిళంలో రిలీజ్ చేస్తున్నారు. పూర్తిస్థాయి యాక్షన్, థ్రిల్లర్, కామెడీ అంశాలతో వినోదాత్మక చిత్రంగా దీనిని రూపొందించారు. ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ సరసన నయన్ సారిక, ప్రగతి శ్రీవాస్తవ హీరోయిన్లుగా నటించారు. ప్రతినాయకుడి పాత్రలో రాజ్ అరుణ్ నటించగా, దర్శకుడు ఉదయ్ బొమ్మిశెట్టి ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. వెన్నెల కిశోర్, సత్యం రాజేష్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు.

తెలుగులో ఒక చిన్నపాటి దొంగ పాత్రలో ఆనంద్ దేవరకొండ నటన, వినోదం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విభిన్న కథలతో తెలుగులో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న ఆనంద్ దేవరకొండ, ఇప్పుడు 'జై జై గణేశా' ద్వారా కోలీవుడ్ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధమయ్యారు.